

# కరెంట్ మీటర్

మీ జోష్.. షేస్తా?

**1** ఆస్కార్ అవార్డు విజేత జీన్ హాక్‌మాన్, ఆయన భార్య బెట్సీ అరాక్వా ఇటీవల మరణించారు. బెట్సీ ఓ వైరల్ వ్యాధి కారణంగా మృతిచెందారు. ఆ వ్యాధి ఏది?

**2** జపాన్ దేశానికి చెందిన 108 ఏండ్ల క్షురకురాలు ప్రపంచంలోనే అత్యంత వృద్ధ క్షురకురాలి (ఫిమేల్ బార్బర్)గా గిన్నిస్ రికార్డు సాధించారు. ఆమె పేరేంటి?

**3** భారతదేశంలో ఆలయాల అభివృద్ధి కోసం ప్రారంభించిన ప్రసాద్ పథకంలో తెలంగాణకు చెందిన గుడి చోటు దక్కించుకున్నది. అది ఏది?

**4** భారత జట్టు సారథి రోహిత్ శర్మ వన్‌డే క్రికెట్ చరిత్రలో అత్యధిక విజయశాతం కలిగిన కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు. ఆయన విజయశాతం ఎంత?

**5** భారతీయ సినీ రంగంలో ఐఐఎఫ్ఏ పురస్కారాలను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తారు. ఈ ఏడాదికిగాను ఏ సినిమా ఉత్తమచిత్రం సహా పది పురస్కారాలను గెలుచుకుని వార్తల్లో నిలిచింది?

**6** సంగీత కళానిధి నేదునూరి కృష్ణమూర్తి శిష్యుడు, తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసుడు, అన్నమయ్య పాటను బహుళ ప్రాచుర్యంలోకి తెచ్చిన గాయకుడు మార్చి 9న మరణించారు. ఆయన ఎవరు?

**7** భారతదేశ టేబుల్ టెన్నిస్ చరిత్రలో పేరుగాంచిన ఓ క్రీడాకారుడు ఆటకు వీడ్కోలు పలికారు. 2004లో అర్జున, 2022లో అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అందుకున్న ఆ విశిష్ట క్రీడాకారుడు ఎవరు?

**8** పులుల సంరక్షణ కోసం భారత ప్రభుత్వం కొన్ని అటవీ ప్రాంతాలను టైగర్ రిజర్వ్‌లుగా ప్రకటిస్తుంది. ఇటీవల దేనిని 58వ టైగర్ రిజర్వ్‌గా పేర్కొన్నది?

**9** కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో తొమ్మిదేండ్ల పాలనకు తెరపడింది. ఆయన స్థానంలో ఆ దేశపు 24వ ప్రధానమంత్రిగా ఎవరు ఎన్నికయ్యారు?

**10** తెలుగు రచయిత్రి తుర్లపాటి రాజేశ్వరి 2024 సంవత్సరానికిగాను కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారం గెలుచుకున్నారు. ఏ పుస్తకానికి?





















## జవాబులు

1. హంటావైరస్ పల్మనరీ సిండ్రోమ్
2. షిట్సు హకోయిషి
3. బల్కంపేట ఎల్లమ్మ గుడి
4. 142 వన్‌డేల్లో 105 మ్యాచ్‌లు గెలిచి 73.94 శాతం రేటింగ్ సాధించాడు.
5. కిరణ్ రావు దర్శకత్వంలో వచ్చిన 'లాపతా లేడీస్'
6. గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ (76)
7. ఆచంట శరత్ కమల్
8. మాధవ్ టైగర్ రిజర్వ్ (మధ్యప్రదేశ్)
9. మార్క్ జోసెఫ్ కార్నీ
10. ఈతచెట్టు దేవుడు (ఒరియాలో గోపీనాథ్ మహంతి 'దాది బుఢా'కు అనువాదం)